ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు – ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు - నాన్ క్యాడర్ అధికారుల కామన్ పూల్ – సాధారణ పరిపాలన శాఖ లో ప్రభుత్వ ఉప కార్యదర్శిగా పనిచేయుచున్న శ్రీ ఎం. హనుమంత రెడ్డి గారిని తాత్కాలిక ప్రాతిపదికన ప్రభుత్వ సంయుక్త కార్యదర్శిగా పదోన్నతి కల్పించుట మరియు నియామకం ఉతర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (అ.గో.ఎఫ్.) శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య:487 తేదీ: 06.03.2019.

పరిశీలించండి:

జి. ఓ. ఎం ఎస్. సంఖ్య 24, సాధారణ పరిపాలన (అ.గో.ఎఫ్.) శాఖ, తేదీ: 20.02.2019.

-0-

ఉత్తర్వులు:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 లోని నిబంధన 10(ఎ) ప్రకారం సింగల్ యూనిట్ పరిధిలోని విభాగాధికారి లైనులో నాన్ క్యాడర్ ప్రభుత్వ ఉప కార్యదర్శి గా పనిచేయుచున్న శ్రీ ఎం. హనుమంత రెడ్డి గారిని ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి పదవికి, పదోన్నతిని తాత్కాలికంగా కల్పిస్తూ సవరించిన వేతన చెల్లింపు స్థాయి 2015 వేతన శ్రేణి రూ.73270-1880-78910-2020-84970-2160-91450-2330-100770-2520-108330 ప్రకారం, సాధారణ పరిపాలన శాఖలో నియమించడమైనది. ఈ నియామకం పూర్తిగా తాత్కాలికం. ఎటువంటి నోటీసులు మరియు కారణాలు లేకుండా, ఏ సమయంలోనైనా వారిని పై పదవి నుండి తిరిగి ప్రభుత్వ ఉప కార్యదర్శిగా నియమించే అధికారం ప్రభుత్వమునకు కలదు.

2. పైన తెలిపిన పదోన్నతి తాత్కాలికమైనది మరియు కోర్టు కేసులు గౌరవ భారత సర్వోన్నత న్యాయస్థానం, గౌరవ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, గౌరవ ట్రిబ్యునల్ మరియు ఇతర న్యాయస్థానములందు పెండింగ్ లో ఉంటే, వాటి తుది ఉతర్వులకు లోబడి ఉండును.

3. పేరా (1) లో ప్రభుత్వ సంయుక్త కార్యదర్శిగా పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉప కార్యదర్శి ప్రభుత్వ ఉత్తర్వులు అందిన 15 రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి పదవిలో చేరాలి. 15 రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు పదోన్నతి పొందిన పదవిలో చేరకపోయిన లేదా సెలవుపై కొనసాగడం ద్వారా పదవిలో చేరనిచో, అధికారి నియామకం దానంతటది రద్దగును మరియు అభ్యర్థి యొక్క పేరు ఆమోదించిన అభ్యర్థుల జాబితా నుండి తొలగింపబడుతుంది. జి.ఓ.ఎం.ఎస్.సంఖ్య 145, సాధారణ పరిపాలన (సేవలు-డి) శాఖ, తేది:15.06.2004 నిబంధనల ప్రకారం ప్రస్తుత ప్యానెల్ లో ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి పదవికి నియామక హక్కు కోల్పోతారు.

4. పై ఉత్తర్వులకు అనుగుణంగా సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకొని నివేదిక పంపగలరు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

అనిల్ చంద్ర పునేఠ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

శ్రీ ఎం. హనుమంత రెడ్డి, ప్రభుత్వ ఉప కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ.

సాధారణ పరిపాలన(ఓ.పి -I/ఎస్.సి-డి) శాఖ వారికి,

చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఇబ్రహీంపట్నం విజయవాడ.

సహాయ చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము శాఖ, వెలగపూడి.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత సిబ్బంది

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వ్యక్తిగత సిబ్బంది

ఎస్.ఎఫ్ /.ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి.).